సంచలన సాయంకాల పత్రిక

# సత్యం



ఉద్యోగులను పోరుబాటలో నడిపించి..
హక్కుల సాధన కోసం ఎత్తిన పిడికిలి దించకుండా
సుదీర్ఘ కాలం రాష్ట్ర ఎన్జీవో సంఘ రాజకీయాలు నెరిపి
ఇప్పుడు అదే ఉద్యోగులకు మలిసంధ్యలో
వేకువ ఉదయాలను అందించడానికి
పెన్షనర్ల సంఘం బాటనెంచుకున్న
పురుషోత్తముడు ఏది చేసినా చరిత్రే..
తన జీవితం మొత్తం ఉద్యోగులకే అంకితమని
మరోసారి నిరూపించి
విజయవాడలో శనివారం జరిగిన
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ పెన్షనర్స్
జాయింట్ యాక్షన్ కమిటీ
రాష్ట్ర చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన

**శ్రీ చౌదరి పురుషోత్తమనాయుడు** గారికి
## ఆత్మీయ శుభాకాంక్షలు

**శ్రీ చౌదరి పురుషోత్తంనాయుడు** గారు, చైర్మన్,
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ, విజయవాడ
కాశీబుగ్గ సర్కిల్ గూడ్స్ & సర్వీసెస్ టాక్స్ అధికారి (విశ్రాంత),
పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం,
జీఎస్టీ అధికారులు, ఉద్యోగుల సంఘం పూర్వ రాష్ట్ర అధ్యక్షులు.


HOTEL
SVD
Family Restaurant A/c
SVD Cross Roads,Srikakulam-532001. A.P.
Cell:94401 95442,
94401 95543,99855 58662

సంచలన సాయంకాల పత్రిక
# సత్యం
https://www.satyamdaily.net/
శనివారం 22-2-2025
సంపుటి: 20 సంచిక: 281
పేజీలు: 8 వెల: రూ.1



## జాలర్లకు చిక్కిన 28 కిలోల అరుదైన చేప

(సత్యంన్యూస్, ఎచ్చెర్ల)

డి.మత్స్యలేశం జాలర్లకు 28 కేజీల కచ్చప చేప చిక్కింది. ఈ అరుదైన చేప అవయవాలు ఔషధ తయారీలో వినియోగిస్తారని వారు తెలిపారు. ఈ చేప ఆడదైతే కిలో రూ.4వేలు, మగదైతే కిలో రూ.12 వేలు ధర ఉంటుందని జాలర్లు తెలిపారు. ఈ చేప విక్రయం కోసం ఒడిశా తీసుకెళ్లారు. ఈ చేప ఆడైనా, మగ అయినా ధర లక్షల్లో ఉంటుందని జాలర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తండేలు సినిమాతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో డి.మత్స్యలేశం గ్రామం పేరు బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది.






❖కలెక్షన్ల కోసం విధులు మొత్తం బయటే
❖అన్ని విభాగాలూ ఆయన చేతిలోనే!
❖పీహెచ్‌సీకి వెళ్తే రూ.10వేలు ❖కారు కోసం నకిలీ బిల్లులు
❖స్కానింగ్, ల్యాబ్, ఆసుపత్రిలకు సింగిల్ విండో
❖డీఎంహెచ్‌వో అండతో డీపీఎంవో దందా

## అందరికీ పదిన్నరట..
# డీపీఎంవో రావడమే భాగ్యమట!

దేవతల్లో ఇంద్రుడిని నేనే.. జంతువుల్లో సింహాన్ని నేనే.. పక్షుల్లో గరుత్మంతుడ్ని నేనే అంటాడు గీతలో కృష్ణభగవానుడు. దానికి మరికొద్దిగా పొడిగిస్తే హీరోల్లో చిరంజీవిని నేనే.. తారల్లో శ్రీదేవిని నేనే.. కూరల్లో వంకాయిని నేనే.. పాటల్లో వేటూరిని నేనే.. మంత్రుల్లో ముఖ్యమంత్రిని, స్టార్స్‌లో స్టూపర్‌స్టార్‌ని, షేర్స్‌లో హర్షద్‌మెహతాని నేనే అంటాడు ముళ్లపూడి వెంకటరమణ. ఎప్పుడో 30 ఏళ్ల క్రితం రాసిన ఈ డైలాగు ఇప్పుడు వైద్య ఆరోగ్యశాఖలో మన డీపీఎంవోకు అచ్చుగుద్దినట్టు సరిపోతుంది. కార్యాలయంలో సూపరింటెండెంటూ ఆయనే.. అర్బన్ పీహెచ్‌సీలకు డీపీఎంవో ఆయనే.. రూరల్ పీహెచ్‌సీలకు తనిఖీ అధికారీ ఆయనే.. పెట్రోల్ బంక్‌లూ ఆయనవే.. స్కానింగ్ సెంటర్లూ ఆయనవే. ఆయనే సర్వాతంర్యామి. ఆయన చెప్పితేనే వైద్యఆరోగ్యశాఖలో పని పూర్తయ్యేది.

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

అందరికీ ఉదయం డ్యూటీ.. అయ్యగారి రాకకు మాత్రం వేళాపాలా లేదు. స్వయంగా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అయినా ఉదయం 10.30 గంటల లోపు ఫేస్ రికగ్నె జేషన్ యాప్‌లో ఒకసారి ముఖం చూపించాలి. కానీ ఇక్కడ ఎన్‌హెచ్‌ఎం డీపీఎంవోగా పని చేస్తున్న డాక్టర్ బి.రవీంద్ర మాత్రం తన ముఖారవిందాన్ని ఎఫ్‌ఆర్‌ఎస్‌లో చూపించడా నికి వేళాపాలా లేదు. అడిగే నాధుడు కూడా ఉండడు. ఎందుకంటే.. సాక్ష్యాత్తు డీఎం హెచ్‌వో ఈయన్ను జిల్లా మొత్తం కలెక్షన్ ఏజెంట్ కింద తిప్పుతుండటం వల్ల ప్రధాన కార్యాలయానికి 10.30 గంటల లోపు రావాలన్న నిబంధన పాటించకపోయినా అడగడంలేదు. నీకిది, నాకది పద్ధతిలో పంచుకోవడం కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని పీహెచ్‌సీల్లో సుడిగాలి పర్యటన చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం డీపీఎంవో స్వయంగా ఆయనొక మెడికల్ ఆఫీసరన్న - మిగతా చివరి పేజీలో




• ఎడిటోరియల్

# యుద్ధానికి ముగింపు ఎప్పుడు?

అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ బుధవారం నాడు రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్‌తో గంటన్నరపాటు ఫోన్లో చర్చలు జరిపారు. ఉక్రెయిన్ పోరును ముగించేందుకు సంప్రదింపులు ప్రారంభించాలని ఇద్దరూ అంగీకరించారు. నేతలిద్దరూ సౌదీ అరేబియాలో భేటీ అయ్యే ముందు ఇరు దేశాల ప్రతినిధి వర్గాలు చర్చలు జరుపుతాయి. ఇవీ బుధ, గురువారాల నాటి వార్తల సారాంశం. మరోవైపున అంతకుముందు రోజు ఉక్రెయిన్ నేత జెలెన్స్కీ ఏమన్నాడు! 'ఉక్రెయిన్ లేకుండా ఉక్రెయిన్ గురించి చర్చలు కుదరవు, తమ భూభాగాలను తిరిగిస్తే దానికి బదులుగా మేము ఆక్ర మించుకున్న కురుస్క్ ప్రాంతాన్ని రష్యాకు అప్పగిస్తాం' అన్నాడు. ససేమిరా అది కుదిరేది కాదని రష్యా స్పష్టం చేసింది. ఏ సంప్రదింపుల్లోనైనా ఐరోపా, ఉక్రెయిన్‌కు భాగస్వామ్యం ఉండాల్సిందే, ఉక్రెయిన్ భద్రతకు గట్టి హామీ కావాలంటూ బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీతో సహా ఏడు నాటో కూటమి దేశాలు ఒక సంయుక్త ప్రకటనలో స్పష్టం చేశాయి. ఇదీ తాజా పరిస్థితి. 'నేను అధికారానికి వచ్చిన ఇరవై నాలుగు గంటల్లోనే ఉక్రెయిన్ పోరును ముగిస్తా' అని ట్రంప్ చెప్పిన సంగతి తెలిసిందే. అయితే అది అంత తేలిక కాదని, ఒకవేళ ముగియాలన్నా కొన్ని నెలలు పడు తుందని అతగాడి యంత్రాంగం చెప్పిన తర్వాత తీరు మారింది. తమ ఆయుధాలు అమ్ముకోవటానికి, లాభాలను కొనసాగించటానికి ఉక్రెయిన్ పోరు కొనసాగాలని అమెరికా ఆయుధ పరిశ్రమ ఒత్తిడి తెస్తున్నది. నిజానికి ఉక్రెయిన్ పోరుతో నిమిత్తం లేకుండానే నాటో కూటమి దేశాలు జీడీపీలో రెండుశాతం మొత్తాలను ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో అమెరికా ఒత్తిడి తెస్తున్నది, ఐరోపా రక్షణకు తామెందుకు మూల్యం చెల్లించాలని తొలిసారి అధికారానికి వచ్చినపుడే ట్రంప్ ప్రశ్నించాడు. ఇప్పుడు కనీసం ఐదుశాతం ఉండాలని చెబుతున్నాడు. అమెరికా 3.4 శాతం, బ్రిటన్ 2.3, రష్యాకు దగ్గరగా ఉన్న పోలాండ్, బాల్టిక్ దేశాలు నాలుగు శాతానికి అటూఇటూగా ఖర్చు చేస్తున్నాయి. ఇదంతా రష్యాను బూచిగా చూపుతున్న ఫలితమే. ప్రతిదాన్నీ డాలర్లలో కొలుచుకునే ట్రంప్‌కు ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరిస్తే అమెరికన్లకు నష్టమే తప్ప లాభముండదు. అందువలన పుతిన్‌తో చర్చలు జరిపినా నిజంగా పరిష్కారానికి ట్రంప్ ముందుకు వెళతాడా అన్నది సందేహమే. ఇజ్రాయిల్–హమాస్ మధ్య కుదిరిన ఒప్పందానికి విఘాతం కలిగించే విధంగా గాజా ప్రాంతం నుంచి పాలస్తీనియన్లు ఈజిప్టు, జోర్డాన్ వెళ్లి ఆ ప్రాంతాన్ని తమకు అప్పగించాలని ట్రంప్ కోరటం చూస్తున్నదే. ఒకవైపు 2014కు ముందున్న స్థితి గురించి ఉక్రెయిన్ పట్టుబడితే అది వాస్తవికతకు దూరం అని, కొన్ని ప్రాంతాలను వదులుకోక తప్పదనే సందేశాన్ని అమెరికా ఇస్తున్నది. మరోవైపు విలువైన ఖనిజ సంపదలున్న ప్రాంతాలను తమకు అప్పగిస్తే ఉక్రెయిన్‌కు సాయం చేస్తామని కూడా అది బేరం పెట్టింది. దీనికి ఐరోపాలోని ధనిక దేశాలు అంగీకరిస్తాయా? అంటే లేదని వేరే చెప్పనవసరం లేదు. చర్చలు జరపాలన్న ట్రంప్ ప్రతిపాదనను రష్యా వ్యతిరేకించదు. చర్చలు, పరిష్కారం తన అజెండా ప్రకారం జరగాలని అది కోరుకుంటున్నది. నాటోను తమ దిశగా విస్తరించకూడదు, ఉక్రెయిన్‌కు చోటు కల్పించకూడదన్న హామీ కావాలని అది తొలినుంచీ డిమాండ్ చేస్తున్నది. దానికి తిరస్కరించిన కారణంగానే గతంలో తన భాగంగా ఉన్న క్రిమియా ప్రాంతాన్ని 2014లో ఉక్రెయిన్ నుంచి విలీనం చేసుకున్నది. తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో తలెత్తిన వేర్పాటువాదానికి మద్దతు ఇచ్చి ఇప్పటి వరకు దాదాపు ఇరవై శాతం ప్రాంతాన్ని తమ అదుపులోకి తెచ్చుకుంది. దానితో పోలిస్తే జెలెన్స్కీ చెబుతున్న కురుస్క ప్రాంతాన్ని అసలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరమే లేదు. దాన్నుంచి అది వెనక్కు తగ్గటం తప్ప తురుపుముక్కగా వాడే పరిస్థితిలో లేదు.ట్రంప్, అతని అధికారగణం ఆలోచన ప్రకారం నాటోలో ఉక్రెయిన్ చేరకూడదు. నిజంగా అదే జరితే జెలెన్స్కీ రాజకీయంగా ఆత్మహత్యకు పాల్పడినట్లే. చర్చలు జరిగి ఒప్పందం అంటూ కుదిరితే, అది కేవలం సైనిక చర్య నిలుపుదలకే పరిమితమైతే ఐరోపా దేశాల పరువూ పోవటం ఖాయం. ఈ మాత్రం దానికి మూడేండ్లు ఎందుకు ప్రతిఘటించినట్లు అని జనం కూడా ప్రశ్నిస్తారు. ఇంతకాలం జెలెన్స్కీ సేనలు రష్యన్లను ఎదుర్కొంటున్నాయంటే అవి ఇచ్చిన ఆయుధాలు, మద్దతే కారణం. ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కార సమస్యలో అమెరికా–ఐరోపా దేశాల మధ్య మిత్ర వైరుధ్యం ఉన్నట్లు ఏడు దేశాల ప్రకటన సూచిస్తున్నది. పుతిన్‌తో చర్చల తర్వాత జెలెన్స్కీ కూడా ట్రంప్‌తో మాట్లాడినప్పటికీ వివరంగా చర్చ జరిగినట్టు మాత్రమే చెప్పాడు తప్ప ఉత్సాహం కనపడలేదు. ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కారం కావాలని అందరూ కోరుకుంటున్నారు. శాంతి చేకూరాలని కోరుకోవటమే కాదు, దానికి చిత్తశుద్ధితో చేతులు కలపటం కూడా ముఖ్యమే.

## ప్రజలకు చేరువలో ప్రభుత్వం



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చనిచ వాటి పరిష్కారానికి తక్షణమే కృషి చేస్తానని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఈమేరకు శనివారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించి ప్రజా దర్బార్‌ను నిర్వహించారు. విశేషంగా ప్రజలు నియోజక వర్గం నుంచి వచ్చి వారి సమస్యలను ఎమ్మెల్యేలకు విన్నవించుకున్నారు. సమస్య ఏదైనా తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని శంకర్ తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు గాని రహదారులు గాని సిమెంట్ రోడ్లు గాని కొళాయిలు గాని సాగునీటి సమస్యలు గానీ త్రాగునీటి సమస్యలు గానీ ఇలా ఏ సమస్యనైన తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సమస్య పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. సమస్యలు విన్నవించుకునేందుకు నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సంకల్పం కార్యక్రమంలో భాగంగా కుంటిభద్ర గ్రామంలో ప్రజలకు మత్తుపదార్థాలు, దొంగతనాల నివారణ వంటి వాటిపై అవగాహన కల్పించి వాటిని అరికట్టే దిశగా ప్రజలను చైతన్యవంతం చేసేఅ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం సీఐ చింతాడ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **– సత్యంన్యూస్ కొత్తూరు**



## మహాకుంభమేళ ముగింపు ఉత్సవాలకు సర్వం సిద్ధం

- లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో వేడుకలు
- ఘాట్ ను సందర్శించిన మున్సిపల్ కమిషనర్
- జోన్ చైర్మన్ పొన్నాడ రవికుమార్



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)


మహాకుంభమేళ ముగింపు ఉత్సవాలకు సర్వం సిద్ధమని, లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ జోన్‌చైర్మన్ పొన్నాడ రవికుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాకుళం నాగావళీ నదీగర్భం, ఉమారుద్ర కోటీశ్వర ఘాట్ వేదికగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను అనుసరించి, ఫిబ్రవరి 26వ తేది మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నాగావళి నదీగర్భంలో విశేష కార్యక్రమాలు జరుగుతాయన్నారు. శ్రీకాకుళం నగర కమిషనర్ ప్రసాద రావు ఘాట్‌ను సందర్శించి, స్థల పరిశీలన, ఏర్పాట్లను పర్యవేక్షించారన్నారు. 26న బ్రహ్మశ్రీ భాస్కరభట్ల శ్రీరామశర్మ ఆధ్వర్యంలో నుండి సుప్రభాత సేవ, బ్రాహ్మీకాల అభిషేకము, అర్చనలతో కార్యక్రమాలు మొదలవుతాయన్నారు. ఉదయం యోగా సాధకులతో యోగ నిరూపణం, సామూహిక అభిషేకములు, హవనములు, అర్చన, అభిషేకం, సాయంత్రం ప్రదోషకాల సామూహిక అభిషేకములు, అర్చనలు జరుగుతాయన్నారు. అనంతరం రాత్రి 10.30గంటలకు మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ప్రత్యేక అర్చన, అభిషేకములు నిర్వహిస్తామన్నారు. రాత్రి 12గంటలకు లింగోద్భవం, ప్రత్యేక దర్శనం అనంతరం తెల్లవారుఝామున బ్రాహ్మీకాలార్చన, మహా పూర్ణాహుతి, మహాకుంభమేళ ముగింపు సభ, ప్రసాద వితరణ ఉంటుందన్నారు. కావున భక్తులు పాల్గొని మహా దేవుని కృపకు పాత్రులు కాగలరని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ చేస్తున్న ఏర్పాట్లు అమోఘమన్నారు. ప్రతీ ఒక్కరూ మహాకుంభమేళా ముగింపు ఉత్సవాలను తిలకించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మెంటారు నటుకుల మోహన్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పి.సుధీర్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది, యోగా సాధకులు తంగి స్వాతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల మనోభావాలు దెబ్బతీయవద్దు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)



రాజకీయ పార్టీలకు ప్రచార సారథులుగా ఉన్న కార్యకర్తల్లో అత్యధిక శాతం బీసీ ప్రజలే ఉన్నారని, రాజకీయ పార్టీలు కార్యకర్తల అండదండలతో గెలిచి ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన తర్వాత వారిని, వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుండటం పట్ల అఖిలభారత బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళ కన్వీనర్, సంఘ సేవకురాలు డాక్టర్ సీపాన గుణవతి విచారం వ్యక్తం చేశారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయ పార్టీలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రతిపక్షం పార్టీ కార్యకర్తలు పార్టీ ప్రయోజనాల కోసం అప్పటి ప్రభుత్వంతో నాయకులతో పోరాడి తమ పార్టీ ప్రయోజనాల కోసం కృషి చేశారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీల నాయకులు కార్యకర్తల మనోభావాలకు వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు గతంలో గత అధికార పార్టీ నాయకులతో చేతులు కలపటం సరికాదన్నారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లాలో అదే పరిస్థితి కొనసాగటం విడ్డూరంగా ఉందని ఆమె తెలిపారు.గతంలో అధికారంలో ఉన్న నాయకులు అప్పటి ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత అధికార పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టి దాడులకు పాల్పడితే ప్రస్తుతం అటువంటి వారిని స్వాగతించడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు.



స్థానిక శర్వాణి విద్యాలయలో ఏడవతరగతి చదువుతున్న వి.వర్షిత తన స్వహస్తాలతో గీసిన అరసవల్లి సూర్యభగవానుని చిత్రాన్ని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆ విద్యార్థినిని అభినందించారు. కార్యక్రమంలోచిన్నారి వి.వర్షిత తల్లితండ్రులు వి.విజయ్‌కుమార్, శ్రావణి తదితరులున్నారు. **– సత్యంన్యూస్, శ్రీకాకుళం**




**సాంకేతిక వర్గం:** జి.వి.ప్రకాష్ కుమార్ సినిమాకు సరిపోయే మ్యూజిక్ ఇచ్చాడు. ప్రియాంక మోహన్ మీద తీసిన పాట అదిరిపోయింది. దాని చిత్రీకరణ కూడా బాగుంది. మిగతా పాటలు కూడా ఓకే అనిపిస్తాయి. నేపథ్య సంగీతం హుషారు పుట్టించేలా సాగింది. లియోన్ బ్రిట్టో కెమెరా పనితనం కూడా ఆకట్టుకుంటుంది. నిర్మాణ విలువలు సిని మాకు అవసరమైన స్థాయిలో.. బాగానే కుదిరాయి. ఇక ధనుష్.. రైటర్ కమ్ డైరెక్టర్ గా తనలోని మరో కోణాన్ని చూపించాడు. ఈసారి అతను యూత్ పల్స్ పట్టుకున్నాడు. ఒక మామూలు లవ్ స్టోరీనే తీసుకుని.. కామెడీ టచ్ తో బోర్ కొట్టించకుండా నడిపించేశాడు. నేటి తరం ప్రేమలు.. బ్రేకప్పుల గురించి బాగానే స్టడీ చేసి.. ఇప్పటి యూత్ కు నచ్చేలా సినిమా తీశాడు.

# రొటీన్ స్టోరీనే జాలీగా!

**కథనం-విశ్లేషణ:**

నటుడిగా ధనుష్ ప్రతిభ ఏంటో కొత్తగా చెప్పాల్సిన పని లేదు. అయితే తనలో మంచి దర్శకుడు కూడా ఉన్నాడని అతను ఇప్పటికే తీసిన రెండు చిత్రాలతో చాటాడు. తొలి చిత్రం 'పవర్ పాండి'లో ఒక నడివయస్కుడి కథను హృద్యంగా చెప్పి తననొక ఫ్యామిలీ సినిమాల దర్శకుడిలా పరిచయం చేసుకున్నాడు ధనుష్. ఆ తర్వాత రెండో చిత్రం 'రాయన్'తో తనలో ఒక యాక్షన్ డైరెక్టరూ ఉన్నాడని రుజువు చేసుకున్నాడు. ఇప్పుడతను యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీల ను కూడా బాగానే డీల్ చేయగలనని చాటాడు 'జాబిలమ్మ నీకు అంత కోపమా'తో. ఇదేమీ కొత్తగా అనిపించే కథ కాదు. ఇందులో గొప్ప మలుపులేమీ ఉండవు. ఎన్నోసార్లు చూసిన కథలాగే అనిపించినా.. బోర్ కొట్టించకుండా సరదాగా సాగిపోవడం దీని ప్రత్యేకత. నేటి యువత మనస్తత్వాలకు అద్దం పడుతూ.. ట్రెండీగా సాగిపోయే సన్నివేశాలు యువతకు బాగానే నచ్చుతాయి. ఓవైపు ఏముంది ఇందులో అనిపిస్తూనే.. ఇంకోవైపు ఈమాత్రం వినోదం సరిపోదా అనిపించే జాలీ టైపు టైంపాస్ సినిమా 'జాబిలమ్మ నీకు అంత కోపమా'. ఎ యూజువల్ లవ్‌స్టోరీ.. ఇదీ 'జాబిలమ్మ నీకు అంత కోపమా' చిత్రానికి ధనుష్ పెట్టిన ట్యాగ్‌లైన్. నిజంగా ఇదేమీ భిన్నమైన.. విశేషంగా అనిపించే ప్రేమ కథ కాదు. ఒక సగటు ప్రేమకథలో ఏం జరుగుతుందో ఇందులోనూ అదే జరుగుతుంది. అబ్బాయి–అమ్మాయి అనుకోకుండా కలవడం.. ఒకరంటే ఒకరికి ఇష్టం ఏర్పడడం.. ఇంతలో అబ్బాయిని తీసుకెళ్లి తన తండ్రికి అమ్మాయి పరిచయం చేయడం.. బాగా డబ్బున్న ఆ తండ్రి జీవితంలో ఇంకా స్థిరపడని ఆ మిడిల్‌క్లాస్ అబ్బాయిని మెచ్చకపోవడం.. ఆ తండ్రి వల్ల అబ్బాయి–అమ్మాయి మధ్య బ్రేకప్ కావడం.. అమ్మాయి మరో వ్యక్తిని పెళ్లి చేసుకోబోతుంటే అబ్బాయి తన పెళ్లికి వెళ్తే అక్కడ ఇద్దరిలోనూ రియలైజేషన్ రావడం.. ఇలా ఒక టెంప్లేట్లో సాగిపోయే సినిమా ఇది. తన నుంచి విడిపోయిన హీరోయిన్ పెళ్లికి హీరో వెళ్లాడు అంటేనే.. అక్కడ చివరికి ఎమోషనల్‌గా ఏదో జరిగి ఇద్దరూ తిరిగి కలుస్తారనే ఫీలింగ్ ప్రేక్షకులకు వచ్చేస్తుంది. ఎందుకంటే తెలుగులో ఈ తరహాలో లెక్కలేనన్ని సినిమాలు వచ్చాయి మరి. ఐతే ఎక్కడా కథ గురించి ఎక్కువ ఆలోచించనివ్వకుండా.. సరదా సన్నివేశాలతో కథనాన్ని పరుగులు పెట్టించడంలో ధనుష్ విజయవంతం అయ్యాడు.

**కథ:** ప్రభు (పవిష్) ఒక షెఫ్. బ్రేకప్ అయిన తన లవ్ స్టోరీ గురించి బాధ పడుతున్న అతడికి పెళ్లి చేయాలని తల్లిదండ్రులు నిర్ణయిస్తారు. పెళ్లి కూతురు తన క్లాస్ మేటే అని తెలుసుకున్న ప్రభు.. తనతో కొన్ని రోజులు ట్రావెల్ చేయాలనుకుంటాడు. ఈ క్రమంలోనే తన లవ్ స్టోరీ గురించి ఆమెకు చెప్పడం మొదలుపెడతాడు. ప్రభును ఎంతో ఇష్టపడి తనతో పెళ్లికి సిద్ధమవుతుంది నిల. కానీ వీరి ప్రేమకు నిల తండ్రి అడ్డుగా నిలుస్తాడు. అయినా నిలనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్న ప్రభు.. ఉన్నట్లుండి మనసు మార్చుకుని ఆమెను అవాయిడ్ చేయడం మొదలుపెడతాడు. తన ప్రవర్తన నచ్చక అతడికి బ్రేకప్ చెప్పి వెళ్లిపోయిన నిల.. కొన్నాళ్లకు తన శుభలేఖను ప్రభుకు పంపుతుంది. ఈ కథంతా చెప్పాక.. తాను పెళ్లి చేసుకోవాలనుకుంటున్న అమ్మాయి సలహాతోనే నిల పెళ్లికి వెళ్తాడు ప్రభు. ఇంతకీ నిలను గతంలో ప్రభు ఎందుకు అవాయిడ్ చేశాడు.. నిల పెళ్లికి వెళ్లి అక్కడ అతనేం చేశాడు.. అక్కడేం జరిగింది.. చివరికి వీరి జీవితాలు ఏ తీరానికి చేరాయి అన్నది మిగతా కథ.

మామూలుగా ప్రేమకథల్లో ఫోకస్ అంటే ప్రేమ జంట మీదే ఉంటుంది. వాళ్లే సినిమాకు ఆకర్షణ అవుతారు. లవ్ సీన్సే యువతను ఎక్కువ ఆకట్టుకుంటాయి. ఐతే 'జాబిలమ్మ నీకు అంత కోపమా'లో మాత్రం హైలైట్ అయింది హీరో హీరోయిన్లు కాదు.. హీరో ఫ్రెండు పాత్ర చేసిన మాథ్యూ థామస్. 'ప్రేమలు' చిత్రంలో చిన్న పాత్రతోనే బాగా నవ్వించిన ఈ మలయాళ కుర్రాడు.. 'జాబిలమ్మ..' సినిమాకు ప్రధాన ఆకర్ష ణగా మారాడు. సినిమాలో నవ్వులు పంచే బాధ్యత మొత్తం తనే తీసుకున్నాడు. అతను చేసిన రాజేష్ పాత్రే లేకుంటే ఈ సినిమా బోరింగ్‌గా తయారై ఉండేదనడంలో సందేహం లేదు. ఈ పాత్ర తెర మీద కనిపిస్తే చాలు ప్రేక్షకుల ముఖాల్లో నవ్వులు విరుస్తాయి. అంత ఫన్నీగా ఆ పాత్రను డిజైన్ చేశాడు ధనుష్. సినిమా ఎక్కడ కొంచెం డౌన్ అవుతోందన్నా.. రాజేష్ క్యారెక్ట ర్ అందుకుని ప్రేక్షకుల్లో జోష్ తీసుకొస్తుంది. ముఖ్యంగా గోవా లో పెళ్లి నేపథ్యంలో నడిచే ఎపిసోడ్ అంతటా రాజేష్ పాత్ర బోలెడంత వినోదాన్నందిస్తుంది. చివరి అరగంటలో కథ ఎమోషనల్ గా మారినా.. రాజేష్ పాత్ర మాత్రం ఇంకోవైపు నవ్వులు పంచుతూనే ఉంటుంది.

ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అయిన ప్రియాంక మోహన్ సాంగ్ తెర మీద కూడా బాగుంది. అది వచ్చే టైమింగ్.. ఆ పాట తాలూకు జోష్ ద్వితీయార్ధానికి బలమయ్యాయి. ఐతే కథకు కీలకం అయిన ప్రేమకథను మాత్రం ధనుష్ సరిగా డీల్ చేయలేదనిపిస్తుంది. చాలా సీన్లు పైపైన లాగించేశాడు. డెప్త్ లేదు. ప్రథమార్ధంలో లవ్ స్టోరీని లైట్ గా తేల్చేయడం వల్ల.. ద్వితీయార్ధంలో ఎమోషన్ అనుకున్నంతగా పండలేదు. హీరో హీరోయిన్లు విడిపోతున్నపుడు ఒక ఫీల్ కలగనపుడు.. మళ్లీ వాళ్లిద్దరూ కలవాలనే తపన కలగడమూ కష్టమే. అందుకే పతాక సన్నివేశాలు కొంచెం నాటకీయంగా అనిపిస్తాయి. ఐతే వినోదపు మాయాజాలంలో ఇలాంటివి కొట్టుకుపోతాయి. సినిమాకు ఇచ్చిన ముగింపు కొందరికి సరదాగా అనిపించొచ్చు. అది కొందరికి అతిగానూ తోస్తుంది. అంతలోనే సీక్వెల్ ప్రకటించడంతో ధనుష్ ఇలాంటి ఎండింగ్ ఇచ్చాడేమో అని కూడా అనిపిస్తుంది. ఓవరాల్‌గా చెప్పాలంటే 'జాబిలమ్మ నీకు అంత కోపమా'లో ధనుష్ ఒక సగటు ప్రేమకథనే వినోదపు పూతతో యూత్‌కు నచ్చేలా చెప్పాడు. టైంపాస్ వినోదం కోరుకుంటే.. ఆ మేరకు ధోకా లేని సినిమా ఇది.

**నటీనటులు:** ధనుష్ మేనల్లుడైన పవిష్ ఈ చిత్రంలో లీడ్ రోల్ చేశాడు. అతను చూడ్డానికి చాలా యావరేజ్ గా అనిపిస్తాడు. ఐతే అతను చేసింది కూడా సింపుల్ మిడిల్ క్లాస్ కుర్రాడి పాత్రే కావడంతో దానికి సూటయ్యాడు. పవిష్ నటన సూపర్ అనలేం. అలా అని తీసిపడేసేలా లేదు. తనకు జోడీగా నటించిన అనిఖ సురేంద్రన్.. ఇంకా చిన్న పిల్లలానే తోస్తుంది. అందుకు ఆమె బాలనటిగా చేసిన పాత్రలు గుర్తుకు రావడం కూడా కారణం కావచ్చు. పాత్రకు అవసరమైన పరిణతి అనిఖలో కనిపించదు. కొన్ని సీన్ల వరకు బాగానే చేసినా.. ఓవరాల్ గా అనిఖ పెర్ఫామెన్స్ యావరేజ్ అనిపిస్తుంది. ప్రియ ప్రకాష్ వారియర్ క్యారెక్టర్ స్క్రీన్ టైం తక్కువే కానీ.. తన పెర్ఫామెన్స్ బాగుంది. ఇక సినిమాకు రియల్ హీరో మాత్రం మాథ్యూ థామసే. ఈ కుర్రాడి పాత్ర.. తన నటన భలే ఫన్నీగా అనిపిస్తాయి. సినిమాలో నవ్వుల క్రెడిటంతా అతడిదే. రబియా ఖాతూన్.. రమ్య రంగనాథన్ తమ పాత్రలకు న్యాయం చేశారు. శరత్ కుమార్.. ఆడుగళం నరేన్.. శరణ్య.. వీళ్లంతా తమ పాత్రల పరిధిలో బాగానే నటించారు.

**– తుపాకి.కామ్ సౌజన్యంతో...**

"వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీ సభ్యత్వం రద్దవుతుంది. అసెంబ్లీకి రాకుండా ఇంట్లోనే కూర్చుంటే మేమే సభ్యత్వం తీసేస్తాం " ప్రస్తుతం ఏపీ స్పీకర్ తో పాటు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు చెబుతున్న మాటలు. తాను అసెంబ్లీకి వెళ్లేది లేదని, ప్రతిపక్ష హెూదా ఇస్తేనే వస్తానంటూ జగన్ పదేపదే చెబుతుండటంతో దానికి కౌంటర్ ఇస్తూ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఇటీవల కొన్ని రోజులుగా జగన్ అనర్హత పై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా పులివెందులకు ఉప ఎన్నికలు తప్పవంటూ రఘురామ చెప్పడంతో పాటు ఆర్టికల్ 190(4)ను తెరమీదకు తేవడంతో అసలు ఏమిజరగబోతోంది? జగన్ కు ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోగా అసెంబ్లీ నుంచే పంపేస్తారా? మిగిలిన 10మంది వైసీపీ సభ్యుల పరిస్థితి ఏంటన్న అనుమానాలు, దానికి తోడుగా విస్తృత చర్చలు సాగుతున్నాయి.



## జగన్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని కోల్పోబోతున్నారా?

స్పీకర్ అనుమతి లేకుండా గైర్హాజరు అయ్యే పరిస్థితులు ఉండవు. ప్రతిపక్ష హెూదా ఇచ్చేదిలేదని ఏపీ స్పీకర్ తేల్చేశారు కాబట్టి సభకు జగన్ రారు, ఆర్టికల్ 190(4) ప్రకారం అనర్హుడిగా ప్రకటిస్తారన్నది ఇప్పుడు జరుగుతున్న ప్రచారం. ప్రస్తుతం స్పీకర్ గావున్న అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజులు ఆ అవకాశం జగన్ ఇస్తాడని, పులివెందులకు ఉప ఎన్నిక ఖాయమని ఆరాటపడు తున్నారు. తెలుగుదేశం శ్రేణులు జగన్‌ను రెచ్చగొట్టి మరీ అసెంబ్లీకి రాకుండా చేయాలని ప్రయత్నిస్తున్నాయి. కాకుంటే వీరి గాలానికి జగన్ చిక్కుతారా? తానంతటతానే ఆ అవకాశం వాళ్లకు ఇస్తే తప్పించి పులి వెందులకు ఉప ఎన్నిక వచ్చే అవకాశం లేదు.

2019కి ముందు జగన్ పాదయాత్ర చేయడానికి అసెంబ్లీని వదిలి వెళ్ళినప్పుడు కూడా అలాగే చర్చ సాగింది. ఆ తర్వాత వైసీపీ అధికా రంలోకి వచ్చాక అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు కూడా శాసనసభా సమావే శాలకు దూరం అయ్యారు. వైసీపీ ఎమ్మెల్యేలు తన కుటుంబం గురించి సభలో చెడుగా మాట్లాడిన తర్వాత చంద్రబాబు అసెంబ్లీ నుండి బయటకు వచ్చి తాను మళ్లీ ఎన్నికల్లో గెలిచి సభలో అడుగు పెడతానని శపథం చేసి సభలో అడుగుపెట్ట లేదు. 2022 నుంచి 2024 ఎన్నికల వరకు చంద్రబాబు సభకు రాలేదు.కేవలం ఏపీ లోనే కాదు అధికార

ప్రెస్"కు బహిరంగ సంపాదకీయాన్ని కూడా ప్రచురించారు. "భారీ రిగ్గింగ్" జరిగిందనే వైఖరిని తీసుకుని సిపిఐ-ఎం ఏడవ అసెంబ్లీలో మిగిలిన కాలానికి అసెంబ్లీని బహిష్కరించింది. ఈ చర్య అప్పట్లో వార్తలకెక్కింది. అప్పట్లో ముఖ్యమంత్రిగా వున్న సిధార్థ్ శంకర్ రాయ్ తీరును జ్యోతిబసు తప్పుపట్టి అసెంబ్లీ సమావేశాలనే బహిష్కరిం చారు. ఇలా సీనియర్ రాజకీయ ఉద్దండులే అసెంబ్లీ సమావేశాలకు వెళ్ళని ఉదంతాలు వున్నాయి. ప్రస్తుతం కెసిఆర్ కూడా అసెంబ్లీకి దూరంగానే ఉన్నారు. అధికారులు కోల్పోయిన తర్వాత ముఖ్యంగా పార్టీ అధినేతలు ఇలా అసెంబ్లీని బహిష్కరించడం సాధారణ అంశంగా మారుతుంది.

### జగన్ గైర్హాజరును లైట్‌గా చూడాలా..

ఇదంతా లైట్ గా తీసుకోవాలని మీడియా ముందు మాట్లాడడా నికే రాజ్యాంగంలోని ఆర్టికల్స్‌ను వాడుకుంటున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 190 (4) ఏదైనా రాష్ట్ర శాసనసభలోని సభ్యుడు 60 రోజులపాటు సభ అనుమతి లేకుండా అన్ని సమావేశాలకు గైర్హాజరైతే సభ ఆ ప్రతినిధి సీటు ఖాళీ అయినట్టు ప్రకటించవచ్చని తెలుపుతోంది. కానీ, ఆ 60 రోజుల కాలాన్ని లెక్కించేటప్పుడు సభ వరుసగా నాలుగు రోజులకు మించి వాయిదా పడిన కాలాన్ని ప్రోరోగ్ అయిన కాలా న్ని పరిగణనలోకి తీసుకోకూడదని తెలియజేసింది. అయితే, రాజ్యాంగం కల్పించిన 60 రోజుల నిబంధనే రాజకీయ నేతలకు అవకాశం ఇస్తోంది.

అసెంబ్లీ సమావేశాలు ఐదేళ్లలో కనీసం 150 రోజులు కూడా జర

# ఆర్టికల్ 190(4) ఏం చెబుతోంది?

రాజ్యాంగంలోని ఆర్టికల్ 190లోని అంశా లను ఉపయోగించుకొని జగన్ శాసనసభ్యత్వం రద్దుచేయాలని తెలుగుదేశం ప్రభుత్వం భావి స్తోంది. దాంతో అసలు ఆర్టికల్190ఏంటి? దానిలోని 4వ క్లాజ్ ఏమి చెబుతోంది? అనే ప్రశ్నలు ప్రస్తుతం ఆసక్తిగా మారాయి.

### ఆర్టికల్ 190(4) ఏమి చెబుతోంది?

భారత రాజ్యాంగంలోని190 ఆర్టికల్ శాసన సభలలో సభ్యుల సెలవులు, సీట్ల కాళీ, ఏ పరిస్థితిలో స్పీకర్ సభ్యునిపై చర్యలు తీసు కోవచ్చు, అదే సభ్యుడిని ఏ నియమం ప్రకారం అనర్హుడిగా ప్రకటించ వచ్చు అనే అంశాలను తెలుపుతోంది. ఇందులో ముఖ్యంగా ఆర్టికల్ 190లోని క్లాజ్ 4 పై సోషల్ మీడియా వేదికగా చర్చసాగుతోంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 190 (4) ప్రకారం 60 రోజుల పాటు ఒక రాష్ట్ర శాసనసభ సభ్యుడు (అనుమతి లేకుండా) అన్ని సమావేశాలకు గైర్హాజరైతే సభ అతని సీటు ఖాళీగా ఉన్నట్లు ప్రక టించవచ్చు. అయితే అసెంబ్లీ జరిగిన 60 రోజులు సదరు సభ్యుడు కావాలని, ఎలాంటి కారణం లేకుండా, అదీ స్పీకర్ అనుమతి తీసు కోకుండా గైర్హాజరు కావాల్సి వుంటుంది.

### జగన్ కు ఆర్టికల్190(4)కి సంబంధం ఏంటి?


ఇక అసలు విషయానికి వస్తే జగన్ అసెంబ్లీలోకి అడుగు పెట్టా లని నిజంగా అనుకోకపోతే ఆయన అసెంబ్లీ సీటును రద్దు చేయవచ్చా? ఆ అధికారం స్పీకర్ కు వుంటుందా? దీనిపై హైకోర్టు న్యాయవాది, రాజ్యాంగం పై రెండు పుస్తకాలు రాసిన హరిబాబు మాట్లాడుతూ అసెంబ్లీ జరిగిన 60 రోజుల పాటు గైర్హాజరయిన పక్షంలో స్పీకర్‌కు ఆ అధికా రం ఉంటుందన్నారు. అయితే దేశంలో ఈ ఒక్క క్లాజ్‌తో ఏ ఒక్క సభ్యుడు తన సభ్యత్వాన్ని కోల్పోలేదని, అయితే సభ్యులు అసెంబ్లీకి రాకూడదని నిశ్చయించుకున్నా, అనర్హత పడకుండా, ఏదో ఒకరోజు వచ్చి సంతకం చేసి వెళుతుంటారని తెలిపారు. స్పీకర్లు కూడా ఈ విషయంలో పట్టుపట్టి చర్యలు తీసుకున్న ఉదాహరణలు లేవన్నారు.

అయితే, ప్రతిపక్ష నాయకులు సుదీర్ఘకాలం పాటు వాకౌట్ చేయడం ఏపీ అసెంబ్లీలో ఒక ఆచారంగా వస్తోంది. కాబట్టి ప్రస్తుతానికి జగన్ పై అనర్హత వేటు పడుతుందని భావించడం కూడా అతిశయోక్తే అవు తుంది. అరవై రోజల పాటు ముందు అసెంబ్లీ జరగాలి. దానికి జగన్ పక్షం అవమానిస్తోందన్న కారణంగా ప్రతిపక్ష నేతలే అసెంబ్లీకి పోని సంఘటనలు తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాజకీయాలలోను జరిగాయి. 1989 మార్చి 25న ప్రతిపక్ష నేతగా ఉన్న జయలలితకు నిండు సభలో పరాభవం జరిగింది. దాంతో డిఎంకె అధినేత కరుణానిధి, ఆమె బద్ధ శత్రువులుగా మారారు. జయ అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధిని తీవ్రంగా విమర్శించారు. అది భరించలేని కొందరు డీఎంకే సభ్యులు ఆమెపై చేయి చేసుకున్నారు. మరికొందరు కొంగుపట్టుకుని లాగారు. దాంతో ఆమె అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. కరుణానిధిని ఓడించే వరకు అసెంబ్లీలో అడుగు పెట్టనం టూ శపథం చేశారు. ఆ ప్రకారమే 1991లో విజయం సాధించి ముఖ్యమంత్రి అయిన తర్వాతనే సభలో అడుగుపెట్టారు.

అటు 1972 ఎన్నికలలో పశ్చిమ బెంగాల్ లో కాంగ్రెస్ ఘన విజ యం సాధించిన తరువాత అదంతా రిగ్గింగ్ వల్లే జరిగిందని సీపీఎం తీవ్ర ఆరోపణలు చేసింది. అప్పట్లో ప్రతిపక్ష నేతగా వున్న సీపీఎం సీనియర్ నేత జ్యోతిబసు ఫలితాలను అంగీకరించడానికి నిరాకరించి కొత్త అసెంబ్లీని "మోసాల సమావేశం" అని ప్రకటించారు. హింసాత్మక సంఘటనలను "సెమీ ఫాసిస్ట్ టెర్రర్"గా అభివర్ణిస్తూ ఆయన "వరల్డ్

గని సందర్భాలే ఎక్కువ ఉంటాయి. గతంలో లాగా అసెంబ్లీ సమావే శాలను ఎక్కువ రోజులు నిర్వహించడం లేదు. 1952లో హైదరా బాద్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఒక్క ఏడాదిలోనే 74 రోజులు సమావేశ మైంది. 2014-2019 మధ్య ఐదేళ్ల కాల వ్యవధిలో అసెంబ్లీ సమావే శాలు129 రోజులు జరిగాయి. 2019- 2024 మధ్య వైసీపీ హయాంలో 79 రోజులు సభ నడిచింది. గట్టిగా ఏడాదికి 15 రోజులు కూడా అసెంబ్లీ సమావేశాలు జరగడం లేదు. ప్రస్తుత సమావేశాల తీరును గమనిస్తే అరవై రోజులు సభ జరగాలంటే 3- 4 సంవత్సరాలు పడుతుంది. ఎన్నికల ఏడాది హడావుడి మొదలౌతుంది. అప్పుడు ఫలానా సభ్యుని సీట్ ఖాళీ అయిందని ప్రకటించినా ఉపయోగంలేదు. ఏది ఏమైనా ఇప్పుడు జగన్‌కు ప్రతిపక్ష హెూదా దక్కే అవకాశం లేదు. జగన్ కూడా మొండిగా అసెంబ్లీకి గైర్హాజరు కావడం కూడా ఖాయంగా కనిపిస్తుంది. మరి కావా లనే జగన్ గీత దాటతారో స్పీకర్ కు ఆ అవకాశం ఇస్తారో లేదో వేచి చూడాలి. ఏదైనా రాజ్యాంగం ప్రకారమే అంతా నడుస్తోందని చెప్పే నీతి కబుర్లు వినడానికి బాగుంటాయిగాని ఆచరణలో సాధ్యమా చూడాలి మరి.

**- బాలకృష్ణ ఎం, సీనియర్ జర్నలిస్ట్, ది వైర్ కోసం**



ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మను గెలిపిం చాలని కోరుతూ శనివారం కూటమి నాయకులు చౌదరి నారాయణ మూర్తి (బాబ్జీ), విశ్వక్సేన్, బెందు మల్లేసులు అంబేద్కర్ యూనివర్సి టీలో గల అధ్యాపకులను కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్ర మంలో కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **- సత్యంన్యూస్, ఎచ్చెర్ల**



ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభమై 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం స్వర్ణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ స్థాయిలలో ఉన్న అధికారులు, నాయకులు, పాల్గొని వారి పాత జ్ఞాప కాలు గుర్తు చేసుకుంటూ కళాశాలతో ఉన్న అనుబంధాలను నెమరు వేసుకున్నారు. దీంతోపాటు కళాశాల అభివృద్ధికి తాము ఎల్ల ప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి పండుగ వాతావరణాన్ని తలపింపజేశారు.
**- సత్యంన్యూస్ కొత్తూరు**

## 9 నెలల కూటమి పాలన ప్రజా వంచక పాలన

**(సత్యంన్యూస్, పాతపట్నం)**



ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాల పేరుతో రాష్ట్ర ప్రజల ను, ముఖ్యంగా పేద మధ్యతర గతి ప్రజలకు హామీ ఇచ్చిన చంద్ర బాబు ప్రభుత్వం, ఆ పథకాల అమలులో పూర్తిగా విఫలమైం దని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఎద్దేవా చేశారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. నారా చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక పింఛన్లు మాత్రమే అందిస్తున్నారని, అందులోనూ కోతలు విధిస్తూ నిర్వీర్యం చేస్తు న్నారన్నారు.ఆర్థిక సమస్యలు అంటూ సూపర్ సిక్స్ హామీలను ఎగ్గొట్టడా నికి ప్రయత్నిస్తున్నారన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చినప్పుడే అప్పటి సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆర్థిక పరిస్థితులను బేరీజు వేసుకుని తాను ఇస్తున్న పథకాల కంటే ఎక్కువగా చంద్రబాబు సంక్షేమ పథకాలను ఇవ్వలేరని చెప్పారని తెలిపారు. కానీ 14 ఏళ్లు సీఎంగా, ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ఆర్థికమంత్రిగా పని చేసిన చంద్రబాబుతోపాటు బీజేపీ నేతలు,పవన్ కళ్యాణ్‌లు మేమున్నాం సూపర్ సిక్స్ అమలు చేస్తాం అంటూ ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టారని తెలిపారు. ఆనాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అప్పులు చేశారని చెబు తూనే సంపద సృష్టించి సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామంటూ చంద్రబాబు అన్నారన్నారు. ఎంతో అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు తీరా ఇప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయ డం లేదన్నారు. సంక్షేమ పథకాలను పూర్తిగా నిలిపివేశారన్నారు. ఇప్పటికే ఉన్న పథకాలను సైతం రద్దు చేసే దిశగా చంద్రబాబు పాలన ఉండటంతో సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతున్నాయన్నారు. కూటమి పాలనలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోయాయని, రైతులకు పెట్టుబడి సాయంగా ఇస్తామన్న అన్నదాత సుఖీభవ పథకానికి అతీగతి లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అనేక అవకాశాలు కల్పించిన నాయకుడు జగనేనన్నారు.

## మందసలో అర్ధరాత్రి చోరీ

**(సత్యంన్యూస్, మందస)**



మందస మేజరు పంచా యతీ కొత్తవీధిలో ఉన్న శ్రీ సత్యసాయి కమల్ బిల్డింగ్ మెటీరియల్స్ షాప్ అండ్ గోడాన్‌లో శుక్రవారం అర్ధ రాత్రి చోరీ జరిగింది. షాపులో నిల్వ ఉన్న సుమా రు రూ.లక్ష వరకు దొంగలు తీసుకుపోయారు షాపు, గోడా న్ వెనుక భాగం నుంచి షాపులోకి దొంగలు ప్రవే శించి షాప్ ముందు భాగంలో పక్కన ఉన్న ఇనుము తలుపులు తాళా లు విరగగొట్టి షాప్ లోపలికి చొరబడ్డారు. షాప్ లోపల షాప్‌చుట్టూ ఉన్న సీసీ కెమెరా లకు సంబంధించిన వైర్లు కట్ చేశారు. విద్యుత్ బల్బులను పీకేశారు. ఈ చోరీ సంఘటన సంచలనంగా మారింది. మందస బస్టాండ్‌కు దగ్గరలో ఉన్న ఈ షాప్‌లో దొంగతనం జరగ డంతో వ్యాపారులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జరిగిన సంఘ టనపై షాప్ యజమా నులు ఇప్పిలి వెంకటేశ్వరరావు, మద్ది నవీన్ పోలీసులకు పిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి ఎస్సై కె.కృష్ణప్ర సాద్ చేరుకొని పరిశీలించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రూప్-2 సర్వీసెస్ పరీక్షలకి సమయపాలన పాటించాలి

**(సత్యంన్యూస్, శ్రీకాకుళం)**

జిల్లాలో 15 పరీక్షా కేంద్రాలలో ఈనెల 23న జరగ నున్న గ్రూప్-2 సర్వీసెస్ పరీక్షలకు అభ్యర్థులంతా సమయ పాలన పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈమేరకు ఒక ప్రకటన విడు దల చేశారు. ఆన్‌లైన్ విధానంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే ఈ పరీక్షలు రెండు సెషన్లలో జరుగుతాయని, పేపర్-1 ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు, పేపర్-2 మధ్యా హ్నం 3నుండి సాయంత్రం 5:30గంటల వరకు జరుగుతాయ న్నారు. శ్రీకాకుళం మండలంలో 8, ఎచ్చెర్ల మండలంలో 7 కేంద్రాలు కేటాయించామన్నారు. అభ్యర్థులు సమయపాలన పాటించాలని, కాలిక్యు లేటర్, మొబైల్‌ఫోన్, స్మార్ట్‌వాచ్, బ్లూటూత్ మొదలైన ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలకు సంబంధించిన సందేహాలు ఉంటే, అభ్యర్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని కంట్రోల్‌రూమ్‌కు చెందిన ఫోన్‌నెంబర్ 08942240557కు సంప్రదించవచ్చు న్నారు. హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపుకార్డు (పాస్‌పోర్ట్, పాన్‌కార్డ్, ఆధార్‌కార్డ్, ఓటర్‌కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వ ఉద్యోగి ఐడీ కార్డ్) తప్పనిసరిగా తీసుకురావాలని, ఉదయం పరీక్షకు 9:30 గంటలకు (గ్రేస్ పీరియడ్ 9:45), మధ్యా హ్నం పరీక్షకు 2:30 గంటల (గ్రేస్ పీరియడ్ 2:45) లోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఆ తర్వాత ఎవ్వరినీ అనుమతించమని పేర్కొన్నారు.

డ్రైవర్లు కావలెను
సాయిప్రియ ట్రావెల్స్
శ్రీకాకుళంలో పని చేయుటకు
డ్రైవర్లు కావలెను
కనీసం 2 నుండి 3 సంవత్సరాల అనుభవం కావలెను.
CONTACT:
9440001447, 8341163666

భాస్కర టూర్స్ & ట్రావెల్స్
ఆన్‌లైన్ వర్క్స్
ఈ-రిజర్వేషన్, బస్ టిక్కెట్స్, వాల్వో ఎ/సి, నాన్ ఎ/సి, రైల్వే ఫ్లైట్ టిక్కెట్స్ మొదలైనవి చేయబడును.
ఆర్ట్స్ కాలేజ్ రోడ్, అంబేద్కర్ జంక్షన్ దగ్గర, శ్రీకాకుళం.
సెల్: 77320 63656, 80967 20076
btsrikakulam@gmail.com

ఎం.ఇర్షాద్
USHA
ఆథరైజ్డ్ డీలర్స్
షాప్: 08942-229343
సెల్: 95731 43409
ఎ.కె. ఎంటర్‌ప్రైజెస్
ఉషా సెవింగ్ మిషన్స్, ఆఫీస్ ఫర్నిచర్..
అన్ని రకాల సెవింగ్ మిషిన్లు, ఫేషన్ మేకర్స్, ఎంబ్రాయిడరీ మిషిన్లు, స్పేర్స్ హోల్‌సేల్
రాజా కాంప్లెక్స్, కరెంట్ ఆఫీసు ఎదురుగా, జి.టి. రోడ్డు, శ్రీకాకుళం - 532 001

మెట్రో సోఫా వర్క్స్
అన్ని రకముల సోఫాలు, ఫర్నిచర్ మేనుఫేక్చర్స్ (హోల్‌సేల్ & రిటైల్)
షాపు నెంబరు 1, కొన్నవీధి, వన్‌వే ట్రాఫిక్ రోడ్డు, మాధవ మోటార్స్ దరి, శ్రీకాకుళం
సెల్: 83094 81129

SSJ
శ్రీ స్వర్ణ జ్యూయలరీ
ప్రొ॥ వాళ్ళ కిరణ్‌కుమార్
99636 89666, 90009 07133
జి.టి. రోడ్డు, శ్రీకాకుళం
E-mail: sriswarnajewelleries@gmail.com

SAI OPTICIANS
సరస్వతి మహల్ ఎదురుగా, శ్రీకాకుళం
ప్రొప్రయిటర్: బి.రమణమూర్తి
సెల్: 94407 59739
బ్రాంచ్ ఆఫీస్: గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు, శ్రీకాకుళం, సెల్: 94407 59739

Siva Srinivasa
Sofa Emporium
Lade Chandra Sekhar Rao
Ph. No: 94401 21710
63053 35395, sekharlifestyle99@gmail.com
NEAR SURYA MAHAL THEATRE
WOMEN'S COLLEGE ROAD,
SRIKAKULAM - 532 001




# ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్
# ప్లీజ్.. రోస్టర్ పాయింట్లను సరిచేయండి!




**గత పదిహేను రోజుల నుంచి గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు కంటి మీద కునుకు లేకుండా ఆందోళన చేస్తున్నారు. కారణం.. గ్రూప్-2 నోటిఫికేషన్‌కు సంబంధించి రోస్టర్ పాయింట్లు ఏర్పాటు చేయడంలో తప్పు జరిగింది కనుక దానిని సవరించి మెయిన్స్ పరీక్ష పెట్టాలి అన్నది ఉద్యోగార్థుల డిమాండ్. సామాజిక న్యాయం కోసం రాజ్యాంగం ద్వారా లభించిన ఉద్యోగాల రోస్టర్ పాయింట్లు గ్రూప్-2 ఉద్యోగాలకు సరిగ్గా ఎంచలేదని ఆధారాలతో సహా పలువురు నిరుద్యోగులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కౌంటర్ దాఖలు చేయవలసిన ప్రభుత్వం స్పందించలేదనేది నిరుద్యోగుల వాదన. ఒకవేళ రోస్టర్ పాయింట్లను గనుక సరిగా సవరించకుండా మెయిన్స్ పరీక్ష పెట్టినట్లయితే పలు వర్గాలకు చెందిన ఉద్యోగార్థులకు అన్యాయం జరుగుతుందనేది సత్యం.**

అసలు రోస్టర్ అంటే.. వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్లకు సంబంధించి సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం కోసం రోస్టర్ పద్ధతి అవలంభించబడింది. ఇది ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబరు 77(1) ప్రకారం సమర్థించబడింది. అయితే ప్రస్తుతం గ్రూప్-2 ఉద్యోగ ప్రకటనకు సంబంధించి మాత్రం ఈ 77(1) జీవో ప్రకారం రోస్టర్ కేటాయింపులు సరిగా జరగలేదని అవకతవకలు ఉండటం వల్ల ఉద్యోగార్థులు కోర్టుకెక్కిన పరిస్థితి. నిజానికి మొత్తం ఉద్యోగాల సంఖ్యను బట్టి ప్రతి నియోజకవర్గానికి ఉన్న ఉద్యోగాల సంఖ్యను బట్టి ఇంత శాతం ఉద్యోగాలు లభించాలి అనే లెక్కన తయారు చేయబడే పట్టికను రోస్టర్ అంటారు. రోస్టర్ పాయింట్ల సరైన కేటాయింపు వల్ల ప్రభుత్వ నియామకాల్లో పారదర్శకత పెరుగుతుంది.

**తాజా వివాదం:**

గ్రూప్-2 పోస్టుల భర్తీకి 2023 డిసెంబరు 7న జారీ చేసిన ఉద్యోగ ప్రకటనలో మహిళలు, క్రీడాకారులు, దివ్యాంగులు, మాజీ సైనికులకు ప్రత్యేక రిజర్వేషన్ పాయింట్లు ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో ఉద్యోగార్థులు కేసులు వేశారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ రోస్టర్‌ని సరిగా అమలుచేయడం లేదనేది ప్రధాన అంశం. అంతేకాదు.. రాష్ట్ర ప్రభుత్వం 2023 ఆగస్టులో జారీ చేసిన జీవో 77, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా కొన్ని వర్గాలకు రిజర్వేషన్ పాయింట్లు కేటాయించారన్నది వాదన. దీనివల్ల సామాజిక న్యాయం, పారదర్శకత లోపిస్తుంది.

**ఉద్యోగార్థుల వాదన:**

రోస్టర్ పాయింట్లు సరిచేయకుండా మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తే భవిష్యత్తులో వచ్చిన ఉద్యోగాలు కోల్పోవలసిన పరిస్థితి వస్తుందని, అంతకు మించి అసలు నోటిఫికేషన్ రద్దయిపోతుందని ఇటీవల జార్ఖండ్‌లో జరిగిన విషయాన్ని ఉదహరిస్తున్నారు. జార్ఖండ్‌లో అక్కడ ఇచ్చిన రోస్టర్ తప్పుల వల్ల కొన్నాళ్లకు ఉద్యోగాలు చేస్తున్నవారిని తొలగించారు. కనుక రోస్టర్ విధానంలోని తప్పులను సవరించి, వీలైనంత త్వరగా మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని ఉద్యోగార్థులు గత 15 రోజుల నుంచి అన్నం, నీళ్లు మానేసి రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు దాదాపు ప్రతి జిల్లా నుంచి ఉద్యోగార్థులు ఏకబిగిన ఐకమత్యంతో ఆందోళనలు చేస్తున్నారు.

ఏపీపీఎస్సీ ఉద్యోగాల భర్తీకి సంబంధించి అత్యున్నత స్వతంత్ర వ్యవస్థ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫిబ్రవరి 23, 2025న ఆదివారం పరీక్షలు జరపడానికి సన్నాహాలు చేస్తోంది. అయితే ఈ పరీక్షను ఆపి, రోస్టర్ పాయింట్ల లెక్క తేల్చి వీలైనంత త్వరగా మెయిన్స్ పెట్టాలని ఎమ్మెల్సీలు చిరంజీవి, శ్రీకాంత్, రాంభూపాల్ రెడ్డి, ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్ అనురాధను శుక్రవారం సాయంత్రం కలిసినట్టు చిరంజీవి చెప్పారు. మెయిన్స్ రాయవలసిన సుమారు 92 వేల మంది ప్రభుత్వ నిర్ణయం కోసం నరాలు తెగే ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

ప్రస్తుతం ఉన్న సిస్టమ్‌లో ఒక గవర్నమెంట్ కొలువు సాధనకు సగటున ఐదు సంవత్సరాలు పడుతుంది. ఇక కేసులుంటే నోటిఫికేషన్‌కి పష్కర కాలం పట్టిన ఉదంతాలు ఉన్నాయి. సొసైటీలో గవర్నమెంట్ జాబ్ అంటే ఒక రకమైన క్రేజ్. మంచి జీతభత్యాలతో పాటు ప్రజాసేవ కూడా చేయవచ్చు. ఒక స్థిరమైన జీతం. అందుకే పాపం ఉద్యోగార్థులు తిండి తినడం మానేసి అయినా సరే పరీక్షలకు ప్రిపేరవుతుంటారు. ఒక కొత్త పుస్తకం మార్కెట్‌లోకి వస్తే ఆ పూటకి అన్నం మానేసి ఆ డబ్బులతో పుస్తకం కొని చదువుతుంటారు. ఇటు సొసైటీ కూడా వారిని సూదుల్లాగా పొడుస్తుంటుంది. ఒకపక్క అమ్మానాన్నల ఆశలు అడియాశలు కాకూడదని భూనభూంతరాలు బద్దలయ్యేలా చదువుతుంటారు.

***వచ్చేవి అరకొర ఉద్యోగాలు.. అవి ఎప్పుడు ప్రకటిస్తారో తెలియదు.. ప్రకటిస్తే సకాలంలో జరగవు.. ఇప్పటిలా రోస్టర్ పాయింట్లు పరిస్థితి వస్తే రోడ్డెక్కాల్సిన పరిస్థితి.. పోరాడాల్సిన స్థితి. మొత్తంగా ఉద్యోగ సాధనా ప్రక్రియ ఒక మహా భారత యుద్ధభూమిని పోలివుంటుంది. యుద్ధం అయినా సరే చేసి జీవితంలో నిలబడాలన్నది బలమైన ఉద్యోగార్థుల కోరిక. కనుకనే కళ్లనిండా ఆశలతో ఒకటికి రెండుసార్లు పరీక్షలు రాసి అనుకున్నది సాధించినవారూ ఉన్నారు. అటు ప్రభుత్వానికి కూడా ఉద్యోగులు కావాలి కదా!***

పెద్దమనసుతో ప్రభుత్వం రోస్టర్ పాయింట్లను సరిచేసి, ఆ వెంటనే పరీలు పెట్టి ఉద్యోగాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.



**- ఇరవై ఐదేళ్లుగా ఉద్యోగార్థుల సేవలో హిస్టరీ రఫీసార్**

## ఏమిటీ రూల్‌ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్?

కేంద్ర ప్రభుత్వం రూల్ ఆఫ్ రిజర్వేషన్ – రోస్టర్ కోసం 100 వరకు పాయింట్లు సూచించింది. ఈ మేరకే భర్తీ జరగాలి. ఇందులో ఉదాహరణ తీసుకుంటే ఓసీ మహిళ మొదటి కేటగిరీలోను, ఎస్సీ మహిళ రెండో కేటగిరీలోను, ఓపెన్ కేటగిరీ మూడులోను ఉంటుంది. ఎస్సీ మహిళ పోస్టు ఖాళీ అయితే మళ్లీ అదే రిజర్వేషన్‌తో ఆ పోస్టును భర్తీ చేయాలి. అయితే ఎప్పుడైతే ఓపెన్ కేటగిరీలో 10 శాతం ఈడబ్ల్యూఎస్ కేటగిరీ చేరిందో.. అక్కడే రోస్టర్ దెబ్బతింది. మహిళ, ఎస్సీలకు సంబంధించి రోస్టర్‌లో, రిజర్వేషన్‌లో ఎటువంటి తేడాలు పెద్దగా కనిపించకపోయినా ఓపెన్ కేటగిరీలో అనేక మార్పులు జరిగిపోయాయి. ఓసీ మహిళగా ఉన్నది ఈడబ్ల్యూఎస్ మహిళగా మారిపోయింది. అలాగే ఓసీ జనరల్ ఈడబ్ల్యూఎస్ జనరల్ అయిపోయింది. ఈడబ్ల్యూఎస్ కోటాలోను, మిగిలిన ఎస్సీ కోటాలోను మహిళా రిజర్వేషన్లు ఒకటికి రెండుసార్లు నమోదైపోయాయి. ఉదాహరణ తీసుకుంటే.. స్టేట్‌వైడ్ పోస్టు హెడ్‌ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసరు పోస్టుకు ఓసీ కేటగిరీలో ఆరు వేకెన్సీలు చూపిస్తూ నోటిఫికేషన్ ఇచ్చారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం మహిళలకు రెండు పోస్టులు కేటాయించాలి. కానీ మూడు కేటాయించారు. అంటే ఒక పోస్టు అధికంగా మహిళలకు వెళ్లిపోయింది. అలాగే మొత్తం 10 పోస్టుల్లో మూడు మహిళలకు కేటాయించాలి. కానీ ఐదు పోస్టుల కింద మహిళలకు చూపించారు. వీటిని ఇప్పుడు సవరించకపోతే భవిష్యత్తులో దీనివల్ల ఉద్యోగాలు కోల్పోయినవారు కోర్టుకెక్కితే మొత్తం రద్దయిపోతుంది. అందుకే పెద్ద ఎత్తున దీనిపై ఆందోళన చేస్తున్నారు. మొన్నటికి మొన్న తెలంగాణలో బయోమెట్రిక్ ద్వారా గ్రూప్ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పి, ఆ విధానాన్ని అవలంభించకపోవడం వల్ల ఆ పరీక్షను రద్దు చేసి మళ్లీ కొత్తగా పరీక్ష రాయాలని కోర్టు తీర్పునిచ్చింది. ఇక్కడ కూడా అలా జరగకుండా ఉండాలంటే ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సివుంది.


## బీజేపీ శ్రీకాకుళం ఈస్ట్ మండల సమావేశం



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

బీజేపీ శ్రీకాకుళం నగరం ఈస్ట్ మండలానికి నూతన అధ్యక్షుని నియామకం గురించి అభిప్రాయ సేకరణకు పోలింగ్ బూత్ అధ్యక్షులు, క్రియాశీల సభ్యులు, మండలంలోని సీనియర్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు బీజేపీ శ్రీకాకుళం జిల్లా సహ ఎన్నికల అధికారి, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు పాల్గొన్నారు. మండలానికి చెందిన సీనియర్ నాయకుడు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ తమ ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిందని, సంస్థాగతంగా పార్టీ బాధ్యతల్లో కూడా మహిళలు 33 శాతం ఉండేవిధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. మండల ఎన్నికల అధికారి సురేష్‌బాబు సింగ్ మాట్లాడుతూ సంస్థాగతంగా మండల అధ్యక్షుని నియామకం కోసం ఈస్ట్ మండలం అర్హత సాధించిందని, మండల అధ్యక్షురాలిగా ఒక మహిళా క్రియాశీల సభ్యురాలిని అందరూ ఏకాభిప్రాయంతో మద్దతు తెలియజేశారని, త్వరలో అధికారికంగా ఆ పేరును ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో ప్రస్తుత మండలాధ్యక్షుడు పూజారి చెల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి దుర్గారావు గాంధీ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొలివి కరుణాకరరావు, డాక్టర్ పైడి సింధూర, కనుగుల లలితకుమారి, కద్దాల శ్యామసుందరరావు, బోర మాధవరావు, ఆరంగి సతీష్, చింతపల్లి విజయ, బలివాడ వెంకట జాహ్నవి, బలగ సాయిదేవి, కలగదండు అప్పలసూరి, పొదిలాపు సూర్యనారాయణ, పల్లా శ్రీరాములు, బొట్ట చిన్నారావు, ఆవల గణేష్‌కుమార్, టంకాల ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ-శ్రమ్ నమోదుతో రూ.2 లక్షలు బీమా



(సత్యంన్యూస్, ఇచ్ఛాపురం)

ఈ-శ్రమ్ నమోదు చేసుకుంటే ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన కింద రూ.2లక్షలు ప్రయోజనం ఉంటుందని, అలాగే ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు పొందవచ్చని గొల్లగండి మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు గండుపల్లి చిన్న రాజారావు తెలిపారు. సోంపేట మండలం చేపల గొల్లగండి గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్స్య శాఖ అధికారులు సహకారంతో శనివారం ఈ-శ్రమ్‌లో నమోదు చేయించుకోవాలంటూ ఇంటింటికి వెళ్లి దానివలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రధాన మంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి యోజనలో భాగంగా ప్రతీ మత్స్యకార కార్మికుడు ఎన్ఎఫ్‌డీపీ కూడా నమోదు చేసుకోవాలన్నారు. మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన ప్రతిఒక్కరూ ఈ రెండు పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సాగరమిత్ర సహాయకులు స్వాతి, గ్రామ యువత పాల్గొన్నారు.






## ఇంటర్ హాల్ టికెట్లు పంపిణీ



(సత్యంన్యూస్, నరసన్నపేట)

ఇంటర్మీడియట్ బోర్డు ఆన్‌లైన్‌లో విడుదల చేసిన హాల్ టికెట్లను ప్రభుత్వ జూనియర్ కళాశాల నరసన్నపేట ప్రిన్సిపాల్ మరపట్ల పవన్ విద్యార్థులకు అందించారు. ఏడాదంతా చదివిన సబ్జెక్టును మూడు గంటల్లో అద్భుతమైన రీతిలో ప్రెజెంటేషన్ చేయడంలో నేర్పుగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షల సమయంలో ఆహారపు అలవాట్లు, నిద్ర, ప్రయాణాలు, మానసిక ఒత్తిడి, ఆందోళన విషయాల్లో జాగ్రత్తలు పాటించాలని ఎకనమిక్స్ అధ్యాపకులు సురవరపు సత్యనారాయణ సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు లైబ్రేరియన్ వదనగిరి తెలిపారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా పరీక్షలు చక్కగా రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రుప్ప సోమశేఖర్, శాంతారావు, ఆనందరావు, రాంప్రసాద్, రవి, ఈశ్వరరావు, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ పదిన్నరట.. డీపీఎంవో రావడమే భాగ్యమట!

(మొదటిపేజీ తరువాయి)

విషయం మర్చిపోయి ఆమధ్య తన లాంటి మరో మెడికల్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేస్తానని బెదిరించారట. ప్రస్తుతం జిల్లాలో ఇదే హాట్‌టాపిక్. ఈయన ఉద్యోగమే ఈమధ్య రెగ్యులరైజ్ అయితే, ఈయన మరో మెడికల్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేస్తాననడంపై డీఎంహెచ్‌వో కార్యాలయంలో పెద్ద ఎత్తున చర్చ నడుస్తుంది. ఒక డాక్టర్‌నే సస్పెండ్ చేస్తానన్న డీపీఎంవో ఇక కిందిస్థాయి ఉద్యోగులతో ఎలా ఉంటారో వేరేగా చెప్పనక్కర్లేదు. పీహెచ్‌సీల్లో అందర్నీ భయపెట్టి జిల్లా కేంద్రంలో తన ఛాంబర్‌కు రప్పించుకుంటున్న డాక్టర్ బి.రవీంద్ర కోసం జిల్లా నలుమూలల్లో ఉన్న పీహెచ్‌సీల నుంచి వస్తున్న సిబ్బంది ఈయన కోసం రోజంతా డీఎంహెచ్‌వో కార్యాలయంలో పడిగాపులు కాస్తున్నారు. ఆమధ్య కొలిగాం పీహెచ్‌సీ (ఇచ్ఛాపురం బోర్డర్)ని సందర్శించి అక్కడ నలుగురు ఏఎన్ఎంలను నాలుగు దులిపేసి జిల్లా కేంద్రంలో తన ఛాంబర్‌కు వచ్చి కలవాలని డాక్టర్ రవీంద్ర ఆదేశించారట. అయ్యగారు పిలిచిన వెంటనే రాకపోతే డీఎంహెచ్‌వో గారికి కోపమొస్తుంది కాబట్టి కొలిగాం నుంచి నలుగురు ఏఎన్ఎంలు వచ్చి రోజంతా డీపీఎంవో గది వద్ద వేచిచూసినా ఆయన మాత్రం కార్యాలయానికి రాలేదని, ఆయన ఎప్పుడొస్తే అప్పుడే దండం పెట్టుకుని వెళ్లాలని అక్కడి సిబ్బంది సూచించడంతో చేసేదిలేక ఏఎన్ఎంలు చేష్టలుడిగి కూర్చుండిపోయారట. నెల మొత్తంమీద డాక్టర్ బి.రవీంద్ర హాజరు పరిశీలిస్తే మూడు నుంచి నాలుగు సార్లకు మించి ఉదయంపూట ఆయన పంచింగ్ ఉండదని తెలుస్తుంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ అనే ఒక విభాగం పని చేస్తుంది. ఇందులో ఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం చూసే డీపీఎంవో మాతా శిశు మరణాలు, ఆసుపత్రి ప్రసవాలు పర్యవేక్షించే డీపీహెచ్ఎన్‌వో, గణాంకాలు చూసే డీఎస్‌వో, ఆర్‌సీహెచ్ ప్రాజెక్టు చూసే డీపీవోలు ఉంటారు. అయితే, వీరందరూ కలిసి జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేసేందుకు పీహెచ్‌సీలకు, అర్బన్ హెల్త్ సెంటర్లకు వెళ్లాలి. కానీ వీరందరి తరపున డీపీఎంవో డాక్టర్ రవీంద్రే అన్ని పీహెచ్‌సీలకు వెళ్లి, అన్ని ప్రాజెక్టుల లెక్కలు ఈయనే తీసుకొని, అన్నింటిలోనూ వాటాలు కొట్టేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ డీటీఎఫ్ కింద ఏ పీహెచ్‌సీకి వెళ్తే, ఆ పీహెచ్‌సీ నుంచి రూ.10వేలు వసూలు చేస్తున్నట్టు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. అంతేకాకుండా ఏ పీహెచ్‌సీకి వెళుతున్నదీ ముందే చెప్పి తాను తినడానికి ఏ మెనూ ఉండాలో కూడా డాక్టర్‌గారు చెప్పేస్తున్నారట. జిల్లాలో ఒక పీహెచ్‌సీకి రూ.10వేలు అంటే పండగే పండగ. ఇలా పీహెచ్‌సీలకు వెళ్లడానికి వీరందరికీ కలిపి ఓ కారుంది. దీనికి నెలలో 2,500 కిలోమీటర్లు తిరిగితే రూ.35వేలు బాడుగ ప్రభుత్వం చెల్లిస్తుంది. కానీ ఎక్కడా 2,500 కిలోమీటర్లు తిరిగిన దాఖలాలు ఉండవు. అయితే రూ.35వేలు కావాలి కాబట్టి దొంగబిల్లులు పెట్టి, తప్పుడు రిపోర్టులు రాసి పీహెచ్‌సీలకు వెళ్లకుండానే వెళ్లినట్టు చూపించి అటు రూ.10వేలు, ఇటు రూ.35వేలు నొక్కేస్తున్నారట. ఈ విధంగా జిల్లాలో ఆరుగురు వైద్యాధికారులకు అద్దెవాహనాలు ఉన్నాయి. అన్నిచోట్లా ఇదే తంతు నడుస్తుంది. 20 రోజుల క్రితం పైడిభీమవరం ఇండస్ట్రియల్ ఏరియాలో ఓ మల్టీ నేషనల్ కంపెనీకి లిక్విడ్ స్టోరేజ్ కోసం ఓ ట్యాంకర్‌ను ఏర్పాటు చేసుకునే అవకాశం వచ్చింది. ఇందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారే పర్మిషన్ ఇవ్వాలి. మల్టీ నేషనల్ కంపెనీ కావడంతో ఒక ట్యాంక్ ఏర్పాటు చేసుకోడానికి అక్షరాలా రూ.లక్ష కొట్టేసినట్టు, దాన్ని వీరిద్దరూ పంచేసుకున్నట్టు చెప్పుకుంటున్నారు. ఆసుపత్రులు, స్కాన్ సెంటర్లు, మెడికల్ ల్యాబ్‌ల అనుమతులు, రెన్యువల్ కోసం వైద్య ఆరోగ్యశాఖలో ఒక విభాగం ఉంది. కానీ ఇందులో ఏ ఫైల్ ముట్టుకున్నా కనీసం రూ.25వేలు ఇవ్వాలి కాబట్టి దీన్ని కూడా పర్యవేక్షించే బాధ్యత డీపీఎంవోకే కొత్త డీఎంహెచ్‌వో అప్పగించారట. అటు అర్బన్ హెల్త్ సెంటర్ల దగ్గర్నుంచి ఇటు పీహెచ్‌సీల వరకు, పరిశ్రమల్లో చమురు ట్యాంకు ఏర్పాటు నుంచి జిల్లాలో ఆసుపత్రుల రెన్యువల్ వరకు అన్నింటినీ ఒకరి చేతిలో పెట్టి కొత్త డీఎంహెచ్‌వో ఎంచక్కా ఇక్కడ హనీమూన్ పీరియడ్‌ను అనుభవిస్తున్నారు.

Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.